# చివరిఘడియల సిద్ధపాటు (1:1-11)

చలన చిత్రమనేది భూకంపంతో ప్రారంభమై, అత్యుత్సాహకరంగా కట్టబడాలని సుప్రసిద్ధ డైరెక్టర్ అన్నాడట. అదే పంథాలో, బలంగా వీచే గాలివంటి శబ్దంతో, అగ్నిజ్వాలలవంటి నాలుకలుగా విభాగింప బడినట్టు కనబడిన రూపంలో పరిశుద్ధాత్మ దిగిరావడం అనే రెండవ అధ్యాయంతోనైతే, అపొస్తలుల కార్యగ్రంథానికి అది గొప్ప ప్రారంభంగా ఉండేదే! ఆ శబ్దంతోనూ, ఉత్సాహంతోను గాక, మొదటి అధ్యాయం నెమ్మదికరమైన (వాతావరణంతో) ప్రారంభించబడింది. ప్రభువైన యేసు అపొస్తులులతో మాట్లాడడంతో ఆరంభమై, అది "బిజినెస్ మీటింగుతో" అంతమౌతుంది! బిజినెస్ మీటింగులు మామూలుగా ఉత్సాహకరంగా ఉండవుగదా?

అపొస్తలుల కార్యగ్రంథం అలా ఎందుకు ప్రారంభమౌతుందో? దానికి కారణం యిది: అపొ. 2. లాటి గొప్ప దినాలకు సిద్ధపాటు అవసరం. అపొ. 2. కొరకు పరమ దేవుడు నిత్యత్వంనుండి సిద్ధపాటు చేస్తునే ఉన్నారు (ఎఫెసీ. 3:10-11). అయితే యిది చివరి ఘడియల సిద్ధపాటైయుంది. ప్రత్యేకించి, యిది అపొస్తులులకు చివరి ఘడియల సిద్ధపాటైయుంది.

ఈ అధ్యాయంలో చాలా పాఠాలు యివ్వబడ్డాయి. అయితే, దేవుని పని చేయడానికి తగినంత సిద్ధపాటు యొక్క ఆవస్యకతనుగూర్చి మనం యిందులో నేర్చుకోవాలి.

## గతం జ్ఞాపకం చేయబడింది (1:1-5)

ముందు జరిగిందేమో జ్ఞాపకంచేస్తూ, అపొస్తులుల కార్యాలను లూకా ఈ విధంగా ప్రారంభించాడు: "ఓ థెయొఫిలా, యేసు.[1] చేయుటకును బోధించుటకును[2] ఆరంభించిన వాటినన్నిటిని గూర్చి నా మొదటి గ్రంథమును రచించితిని" (1-2 వచ.). మొదటి గ్రంథం అనేది - లూకా సువార్తను సూచిస్తుంది. మొదటి గ్రంథాన్ని గూర్చి యిక్కడ ప్రస్తావించినందున, చదివేవాడు తన సువార్త రచనతో, ప్రత్యేకించి, చివరి అధ్యాయంతో పరిచయం గలవాడైయుండాలని లూకా ఎదురుచూచాడు.

లూకా సువార్తలో చివరి దృశ్యం: ప్రభువైన యేసు పరమునకు కొనిపోబడడం; ఆయన అపొస్తలులు యెరూషలేమునకు తిరిగి రావడం కన్పిస్తుంది. (లూకా

24:50-53). యేసు "తాను ఏర్పరచుకొన్న అపొస్తలులకు పరిశుద్ధాత్మద్వారా ఆజ్ఞాపించిన తరువాత", అపొ. 1లో ఆరోహణమనేది జరిగినట్టు చదువుతాం. లూకాసువార్తలో - ఈ ''ఆజ్ఞలు'' - యెరూషలేము మొదలుకొని, సమస్త జనములలో - ''ఆయనపేరట మారుమనస్సును, పాపక్షమాపణయు'' ప్రకటించుతూ, అపొస్తలులు క్రీస్తుకు ''సాక్షులై'' యుండడానికిగాను జారీచేయబడ్డాయి (లూకా 24:47). మరోవిధంగా చెప్పాలంటే, ఈ ఆజ్ఞలు సువార్త పనిని గూర్చినవే (మత్తయి 28:18-20; మార్కు 16:15-16).

యేసు పునరుత్థానుడైన తరువాత, ఆయన తన అపొస్తలులకు ప్రత్యక్షమై, వారిని తనకు సాక్షులుగా తీర్చి దిద్దినట్టు, అపొ. 1:3 గుర్తిస్తుంది: ''ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారికగపడుచు, దేవుని రాజ్యవిషయములను గూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను చూపి వారికి తన్నుతాను సజీవునిగా కనుపరచుకొనెను''. తన సువార్త రచనలో లూకా - ప్రభువైన యేసు కనుపరచిన ఒప్పించే రుజువులను ఉదహరించాడు: ఆయన తన్ను ముట్టుకోమన్నారు; తాను ఒక భూతం కాదనే రుజువుకొరకే ఆయన తన్నుముట్టుకొని చూడమన్నారు (లూకా 24:36-43; అపొ. 10:40-41). గ్రంథస్తం చేయబడిన అనేక పునరుత్థాన రుజువులు ఆయన లేచిన దినాన జరిగినవే!

ఎక్కువ వ్యవధిలో (అపొ. 13:31), అంటే కచ్చితంగా నలభై దినాల్లో ప్రభువైన యేసు అనేక మార్లు ప్రత్యక్షమైనట్టు 3వ వచనంలో చదువుతాం.[3] ''(యేసు) నలువది దినముల కాలములో వారికి పలు సందర్భాల్లో కన్పించారు'' - అని బార్క్లే తర్జుమా అంటుంది.[4]

నలభై దినాలవరకు ఆయన భూమిమీద నిలిచియుండి కేవలం తన స్నేహితుల సహవాసాన్ని అనుభవించాలనే ఉద్దేశంతోకాదు. గాని తన శిష్యులను సిద్ధపరచడానికే ఆగినట్టున్నారు. యేసు, ''దేవుని రాజ్య విషయాలనుగూర్చి వారికి బోధిస్తున్నారు'' (3b వ.). తన వ్యక్తిగత సువార్త ప్రారంభ దినాలనుండి ''దేవుని రాజ్యం'' ఆయనకు ప్రధాన చర్చనీయాంశంగానే ఉంది (మత్తయి 4:17 చూడు). ''దేవునిరాజ్యం ... పోలియున్న'' దంటూ ఆయన తన ఉపమానాలను ప్రారంభించారు (మత్తయి 13:31, 33, 44-45, 47). అయితే యిప్పుడు, రాజ్యాన్నిగూర్చి ఆయన చేసిన బోధలతో తన అనుచరులయొక్క మనస్సులను ఉత్సాహపరచారు. తక్కిన విషయాలతోపాటు, రాజ్యం బలముతో వస్తుందన్న తన వాగ్దానాన్ని ఆయన వారికి జ్ఞాపకం చేసి యుండవచ్చు: ''మరియు ఆయన - ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను'' (మార్కు 9:1).

నేను, నీవు ఈ గొప్ప పనికి సిద్ధపడేటప్పుడు, ప్రభువుయొక్క బోధలను జ్ఞాపకం

చేసికొని, ఆయన "మనకొరకు గొప్పకార్యములు చేసియున్నాడని" కూడా జ్ఞాపకం చేసికొనడం చాల ప్రయోజనకరంగా ఉంటుంది (కీర్తన 126:3).

## పరిపాలన వాగ్దానం చేయబడింది (1:4-8)

రాజ్యాన్ని గూర్చి బోధించేటప్పుడు, ప్రభువు ఒక పెద్ద ఆటంకాన్ని అధిగమించ వలసివచ్చింది. "రాజ్యం" అని ప్రభువు ఉపయోగించినప్పుడు, తన మనస్సులో ఒక ఉద్దేశం ఉండేది; "రాజ్యం" అని అపొస్తలులు విన్నప్పుడు వారి మనస్సుల్లో దానికి భిన్నమైన భావం ఉండేది. వారి మనస్సుల్లోను హృదయాల్లోను దేవుని ఏలుబడి జరిగే ఆత్మసంబంధమైన సంస్థ స్థాపింపబడుతుందని ప్రభువువారి మనస్సులో ఉందిగాని, ఆయన భూసంబంధమైన రాజ్యం చేస్తారనే భావనే తన శిష్యుల మనస్సుల్లో మిగిలిపోయింది. ఇశ్రాయేలు యొక్క శత్రువులను మెస్సీయా ఓడించి, యెరూషలేములో తన సింహాసనాన్ని స్థాపిస్తారనే భావనే వారికుంది.[5] తన రాజ్యం "ఈ లోక సంబంధమైనదికాదని" యేసు నొక్కి చెప్పారు (యోహాను 18:36). అయినా, ఆ భావనను గ్రహించడం తన శిష్యులకు కష్టంగా ఉండేది. అపొస్తలులకు సరియైన అవగాహన లేకపోవడమే 1:4-8కి కారణంగా ఉంది. వారి సిద్ధపాటులో అత్యవసరమైన భాగంగా ఒక వింతైన వాగ్దానాన్ని ప్రభువు చేశారు. కాని ఆయన అపొస్తలులైతే ఒక రాజకీయమైన సంస్థలో, గౌరవపదమైన స్థానాలకొరకు కనిపెడుతున్నారు. వారు ఎదురుచూస్తున్న దానినంతటిని మించిన గొప్ప ఏర్పాటు దేవునికి ఉన్నదన్న విషయాన్ని వారు తెలిసికోవాలని ప్రభువుకోరారు. వారు "స్థితి" కొరకు కనిపెట్టారు; వారు "శక్తి" పొందుతారని యేసు అన్నారు.

> ఆయన వారిని కలిసికొని[6] యిలాగు ఆజ్ఞాపించెను - మీరు యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి; యోహాను నీళ్లతో బాప్తిస్మము[7] ఇచ్చెను గాని కొద్దిదినములలోగా మీరు పరిశుద్ధాత్మలో[8] బాప్తిస్మము పొందుదురనెను (4-5 వచ.).

ప్రభువు ద్వారాను యింకా యితరుల ద్వారాను దేవుని రాజ్యం "సమీపంగా ఉందని" తండ్రి తెలిపారు (మత్తయి 4:17); స్థాపిస్తానన్న రాజ్యాన్ని గూర్చిన వాగ్దానం యిప్పుడు నెరవేర్చబడాలి.[9] పైగా తన అనుచరులకు మెస్సీయా పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిస్తారని బాప్తిస్మమిచ్చు యోహానుద్వారా తండ్రి వాగ్దానం చేశారు: "- నేను నీళ్లలో మీకు బాప్తిస్మ మిచ్చుచున్నాను; అయితే నాకంటే శక్తిమంతుడొకడు వచ్చుచున్నాడు; ఆయన చెప్పులవారును విప్పుటకు నేను పాత్రుడనుకాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును" (లూకా 3:16).[10] వారిని నడిపించడానికి పరిశుద్ధాత్మ వస్తాడని ప్రభువు గట్టిగా చెప్పిన సంగతిని అపొస్తలులు విన్నారు

(యోహాను 14:26; cf 15:26-27; 16:12-13; లూకా 12:12). అప్పటినుండి ''కొద్ది దినాలలోగానే'' పరిశుద్ధాత్మను పంపుతానన్న వాగ్దానం నెరవేరబోతుందని ప్రభువు వారికి తెలిపారు.

రెండు వాగ్దానాలు: రాజ్యస్థాపనను గూర్చిన వాగ్దానం; పరిశుద్ధాత్మ యొక్క రాకనుగూర్చిన వాగ్దానం. ఈ రెండును విడదీయబడలేని బంధంగా పెనవేయబడ్డాయి. అంటే, పరిశుద్ధాత్మను పంపుతానన్న వాగ్దానపు నెరవేర్పు - రాజ్యస్థాపనను గూర్చిన వాగ్దాన నెరవేర్పుకు అత్యవసరం.

అయితే అపొస్తలుల మనస్సులు ఎక్కడో ఉన్నాయి. కాని రాజ్యాన్ని గూర్చిన ప్రభువుయొక్క ఉపదేశం రాజ్యాన్నిగూర్చి వారికుండిన నిరీక్షణను ఉత్తేజపరచి నట్టుంది. అందుకే: ''ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా?'' అని వారాయన్ను అడిగారు (6 వ.). ఈ మాటల్లో - అపొస్తలుల ఆలోచనలను గ్రహించడానికి - ''తిరిగి యిప్పించడం,'' ''ఇశ్రాయేలు'' అనేవి ముఖ్యమైన పదాలుగా ఉన్నాయి. దావీదు, సొలొమోను దినాల్లో ఇశ్రాయేలు రాజ్యం ఉండిన ఔన్నత్య స్థితిని యేసు తిరిగి యిప్పిస్తారనే భావనే వారికుంది.[11] దీన్ని గూర్చి F. F. Bruce యిలా వ్రాశాడు: ''దైవీక రాజ్యం స్థాపింపబడనైయుంది; దానిలో తామే ప్రధాన కార్యకర్త లైయుండబోతారని, గతంలో మండుతున్న వారి నిరీక్షణా జ్వాలాగ్నికి నేటిప్రశ్న, చివరిగామండే మినుకు మినుకు మంటలా కన్పిస్తుంది.''[12]

''వారు ఆయనను అడుగుచుండిరి'' - అనే పదాల ప్రయోగం శిష్యులు మాటిమాటికి యేసును అడుగుతున్నట్టు సూచిస్తుంది. ''ఎప్పుడు, ప్రభువా? ఎప్పుడు?'' అని వారాయనను ఒత్తిడి చేస్తున్నట్టున్నారు.

వారికి సమాధానం యిచ్చేటప్పుడు, యేసు తన తలను ఊగిస్తున్నట్టు ఊహిస్తు న్నాను: ''కాలములను సమయములను[13] తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు; వాటిని తెలిసికొనుట మీపని కాదు. అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు'' (7-8a వచ.). రాజ్యంయొక్క స్వభావాన్ని అపార్థం చేసికొన్నందున ప్రభువు తన శిష్యులను గద్దించలేదు; త్వరలోనే రాజ్యం యొక్క స్వభావం వారికి అర్థం కాబోతుంది.[14] ***ఎప్పుడు?*** అనే దానికంటే - **''ఎలా?''** అనే భావాన్ని ప్రభువు నొక్కి చెప్పారు. దేవుని కాలపట్టికను నేను మీకివ్వబోయేదిలేదు. అయితే దేవుని రాజ్యం వచ్చినట్టు మీరు యిలా తెలిసికొంటారు: ''***పరిశుద్ధాత్మ*** మీమీదికి వచ్చినప్పుడు మీరు ***శక్తి నొందుదురు.***''

రాజ్యం బలముతో వస్తుందని ప్రభువు చెప్పిన మాటలను గుర్తుచేసికో (మార్కు 9:1). అయితే శక్తి పరిశుద్ధాత్మయొక్క రాకతో వస్తుంది. అలా, పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, శక్తివస్తుంది. అప్పుడు రాజ్యం స్థాపిస్తానన్న దేవుని మాట నెరవేర్చ

బడుతుంది.

ఈ ఆలోచనలన్నీ అపొస్తలుల మనస్సుల్లో గిరగిర తిరుగు తున్నట్టున్నాయి. ''కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురు'' (5 వ.). ''పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందుదురు'' (8 వ.). ప్రభువైన యేసుయొక్క భావమేమో తెలిసికోవాలనే ఆలోచనలో వారు పడినట్టున్నారు.

వారిని ఆశ్చర్య చకితులనుగా చేయడం యేసు యింకా ముగించలేదు. రాజ్యంయొక్క **స్వార్వత్రిక** స్వభావాన్ని గ్రహించడం కూడా అపొస్తలులకు కష్టంగానే ఉంది.[15] పాలస్తీనా అనే చిన్న దేశపు వైభవంమీదనే వారి కలలన్నీ కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే యేసు ''మీరు యెరూషలేములోను, యూదయ, సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను'' (8b వ.). సాధారణంగా, అపొస్తలుల్లో ఎవరుకూడా సిరియాకు దక్షిణపు కొనదాటి ఉత్తరానికి వెళ్లినవారుగాని, తూర్పుకు తూర్పుననున్న గలిలయ సముద్రపు తీరాన్నిగాని, ఐగుప్తు సరిహద్దునుదాటి దక్షణానికిగాని, మధ్యదరా సముద్రాన్ని దాటి పడమరకుగాని - వెళ్లినవారుకారు. ఆయన పునరుత్థాన సందేశాన్ని ప్రతిచోటకు తీసుకొని వెళ్ళటానికి లోకమంతట ప్రయాణం చేయుదురని యేసు తన శిష్యులకు ఇప్పుడు చెప్పెను.[16]

ప్రభువైన యేసుయొక్క యుద్ధ తంత్రపు సంక్షిప్త వర్ణన ఏ తరానికైనా సవాలుగానే నిలిచిపోయింది. సువార్తతో ఇంటివద్ద ప్రారంభించి (యెరూషలేము) ప్రక్కనున్న ప్రాంతాలకు వ్యాపించి (యూదయ సమరయ), చివరిగా లోకమంతటికి[17] వెళ్లడం (''భూదిగంతముల వరకు'') అనేది యిందులో సూచింపబడింది.

''భూదిగంతములవరకు'' వారు వెళ్లినప్పుడు - వారు ఆయనకు ''సాక్షులై'' యుండాలని యేసు తన అపొస్తలులకు తెలిపాడు (8 వ.; లూకా 24:48ని కూడా చూడు). కార్య గ్రంథంలో ''సాక్షి'' అనేది కీలకమైన పదం. ''సాక్షి'' అని తరచుగా తర్జుమా చేయబడిన ఆయా రూపాలుగా, అంటే-నామవాచకంగా గాని, క్రియా వాచకంగా గాని, ఈ గ్రంథంలో ఇరవై తొమ్మిది సార్లు ప్రయోగింపబడింది. అది ''సాక్షి'', ''సాక్ష్యమిచ్చు'' (లేక, ప్రమాణం), లేక ''సరిగా పలుకబడిన'' అని తర్జుమా చేయబడింది. దీనికి గ్రీకు మూలం ***martus*** మార్టస్, లేక (***martur***) మార్టూర్ అనేది - మరణం ద్వారా క్రీస్తుకు సాక్షియై నిలిచినవాడు.

''సాక్షి'' అనే మాటకు ప్రాథమిక అర్థం- తాను కన్నవాటిని విన్నవాటిని గూర్చి తెలియజేసేవాడు అని (అపొ. 4:20). ప్రత్యేకమైన భావంలో అపొస్తలులు సాక్షులై యున్నారు. ఆయన మృతులనుండి లేపబడిన తరువాత వారాయనను ప్రత్యక్షంగా చూచారు గనుక, వారాయన పునరుత్థానానికి సాక్షులై నిలిచారు (1:22). కార్య గ్రంథంలో లూకా సాధారణంగా ఈ భావంతోనే సాక్షులు అనే పదాన్ని ఉపయో

గించాడు. నేను, నీవు పునరుత్థానుడైన ప్రభువును చూచినవారం కాదు గనుక, అపొస్తలులు సాక్షులైయున్న రీతిలో మనమాయనకు సాక్షులమైయుండలేము.[18]

అపొస్తలులు క్రీస్తు పునరుత్థానానికి సాక్షులైయున్నట్టుగా[19] కాక, వేరేరూపంలో "సాక్ష్యము" అనే పదాన్ని నామవాచకంగా గాని, క్రియావాచకంగా గాని లూకా ఉపయోగించాడు. ఉదాహరణకు, మొదటి క్రైస్తవ హతసాక్షియైన స్తెఫను సాక్షియైయున్నట్లు (22:20) మనంకూడా సాక్షులమైయుండవచ్చు. దేవుడు మనకు ఏమి చేశారు[20] (ప్రత్యేకంగా ఆయన మన జీవితాలలో జరిగించిన దానిని గూర్చి) చెప్పవచ్చు. అవసరమైతే మన విశ్వాసంకొరకు చావసిద్ధమైయుండాలి! ఇంటియొద్దను, యింటికి దూరంగాను - క్రైస్తవులు తమ విశ్వాసాన్ని ధైర్యంగా ప్రకటించడమే నేడు అవసరం.

ఇట్టి కార్యసాధనకు సిద్ధపడడంలో - మొదటిగా సవ్వాలును గుర్తించడం; తరువాత తాను కోరిన దానిని నెరవేర్చుటకు దేవుడు మనలను బలపరచునని గ్రహించడమే ప్రాముఖ్యమైన భాగమై యుంటుంది. అపొస్తలులకున్న అద్భుతశక్తులు మనకు లేకపోవచ్చునుగాని, "మనలో కార్యసాధకమైన తన శక్తి" ఉంది (ఎఫెసీ. 3:20)!

## (తిరిగివచ్చు) మరురాక ప్రకటింపబడింది (1:9-11)

నలభై రోజులయ్యే సరికి, తాను నిలిచియున్న కార్యాన్ని ప్రభువు సఫలం చేశారు. ఆయన తిరిగి పరలోకం వెళ్లే సమయం ఆసన్న మయ్యింది. లూకా 24:50-51లో యిలా వ్రాయబడింది: "ఆయన బేతనియవరకు తీసికొనిపోయి చేతులెత్తి వారిని ఆశీర్వదించెను. వారిని ఆశీర్వదించుచుండగా ఆయన వారిలోనుండి ప్రత్యేకింపబడెను." కార్య గ్రంథం 1లో, ప్రభువుయొక్క ఆరోహణం ఈ క్రింది మాటలతో వర్ణింపబడింది: "ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను, అప్పుడు వారికన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను" (9 వ.).[21]

యేసుయొక్క ఆరోహణం ఆయన భూనివాస కాలానికి ఉచ్ఛ స్థితియైయుంది. ఆయన వచ్చిన పనిని ముగించారు; మహిమ (గృహం) లోనికి ప్రవేశింపబోతున్నారు.[22] శిష్యులైతే దిగ్భ్రాంతి చెందారు. 10వ వచనంలో యిలా వ్రాయబడింది: "ఆయన వెళ్లుచుండగా, వారు ఆకాశమువైపు (తీక్షణముగా) తేరిచూచుచుండిరి." ఆయన పునరుత్థానుడైన తరువాత అద్భుతరీతిగా వారియొద్దనుండి వెళ్లింది యిదే తొలిసారి కాదు (లూకా 24:31). ఆయన నిజంగా వెళ్లిపోయారా? లేక గత నలభైదినాల్లో తరచుగా జరిగినట్లు, తటాలున ప్రత్యక్షమౌతారా? (యోహాను 20:16, 19).

అపొస్తలులు ఎక్కువసేపు అలా ఆశ్చర్యంగా చూడనవసరం లేకుండానే పోయింది. "ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద" నిలిచారు (10b వ.). వీరు దేవునిచే పంపబడిన దూతలు.[23] వారు

"- గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు?[24] మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏరీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో, ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (11 వ.).

దేవదూతల మాటలు మానసికంగాను, ఉద్వేగంగాను (emotionally) అపొస్తలులు సిద్ధపడటంలో అవసరమైన భాగమైయుంది. ఈ వర్తమానంలోని మొదటి భాగం **సవాలుతో** కూడినదైయుంది: "యేసు మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొన" బడ్డారు. యేసు వెళ్లిపోయారు. గత నలువది దినాలు జరిగించినట్టు, ఆయన తిరిగి కనబడబోయేది లేదు. ఆయన పరలోకంలో ఉన్నారు. ఆయన పని వారికే అప్పగింపబడింది! ఈ వర్తమానంలోని రెండవ భాగం **ఆదరణతో** కూడి ఉంది. "యేసు, ఏరీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆరీతిగానే ఆయన తిరిగి" వస్తారు, యేసు పరలోకానికి ఆరోహణమైనా, ఏదో ఒకరోజు ఆయన తిరిగి వస్తారు! భూమి మీద ఏది ఎలా సంభవించినా, చివరికి ప్రభువువచ్చి సమస్తాన్ని చక్కపరుస్తారు![25] అందువలన - **"మహా ఆనందముతో"** శిష్యులు యెరూషలేమునకు తిరిగి వెళ్లిరని లూకా తన సువార్త రచనలో గుర్తించడంలో ఆశ్చర్యంలేదు (లూకా 24:52). వారి విజయం నిశ్చయమే!

రెండవ రాకడను గూర్చిన వాగ్దానం మొదటి శతాబ్దపు క్రైస్తవుల ఆదరణకు ప్రశస్తమైన మూలమైయుంది. వారు ఎడతెగక "మారనాతా"[26] (1 కొరింథీ. 16:22). "ప్రభువైన యేసు, రమ్ము" (ప్రకటన 22:20). దేవదూతలు అపొస్తలులకు అభయమిచ్చినట్టు. ఆయన ఏరీతిగా వెళ్లెనో ఆరీతిగానే తిరిగివస్తారని మనంకూడా అభయాన్ని పొందవచ్చు - ఎదురుచూడకుండ, కనబడే రూపంలో, మేఘాలమీద, గొప్ప శక్తితో ఆయన తిరిగివస్తారు.[27] మొదటి శతాబ్దపు క్రైస్తవులు రెండవ రాకడనుగూర్చి నమ్మినట్టు మనంకూడా నమ్మియుంటే, మన జీవితాలలో అది ఎలాటి మార్పు తెస్తుందో! (2 పేతురు 3:10-11 చూడు).

## ముగింపు

రక్షణసైన్య సంఘ స్థాపకుడైన విలియం బూత్ 80 ఏండ్లలో ఉన్నప్పుడు, దాదాపుగా కండ్ల దృష్టిపోయింది. బైబిల్లో అతడు మిక్కిలిగా ప్రేమించే భాగం ఈ కార్యగ్రంథమే. ఆ పుస్తకాన్ని మరల మరలా చదివించుకొనేవాడు. ఆయన పడకమీదనుండి లేవలేనప్పుడు, బైబిలును తెప్పించుకొనేవాడు. తన వ్రేళ్లను బాగావాడిన ఆ అపొస్తలుల కార్యగ్రంథంలోగుండా త్రిప్పుతూ, "ప్రభువా, దాన్ని మరలా జరిగించు, మరలా జరిగించు" అంటూ గొణిగేవాడు.[28]

యేసు శ్రమల బాప్తిస్మంపొందిన పస్కాను ప్రభువు మనకు తిరిగి ఎలా యివ్వరో;

అలాగే అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మంపొందిన పెంతికొస్తును (ఆయన) మరల అనుగ్రహింపరు. రెండునూ ఒక్కసారి సంభవాలే. అయినా, సువార్త మనం నివసించే ప్రాంతానికి, ఆ తరువాత చుట్టుప్రక్కల ప్రాంతాలకు, చివరిగా లోకమంతటికి తీసికొనిపోబడే తన కార్యక్రమాన్ని దేవుడు మనద్వారా జరిగించగలరు! ఈ భావంతో, ''మరలా జరిగించండి ప్రభువా, మరలా జరిగించండని'' మనం ప్రార్థించవచ్చు!

సూచనలు

[1]''యేసు'' అనే మాటకు గ్లోసరీలో చూడు. [2]యేసు మొదట చేసి తరువాత బోధించాడు. మన ఉపదేశం ఫలబరితంగా ఉండాలంటే, బోధించు ప్రకారం మనం జీవించాలి (1 తిమోతి 4:16). [3]1 కొరింథీ. 15:5-8లో, ఆయన ప్రత్యక్షతల పట్టీ యివ్వబడిందికాని, అందులో కన్పించని ప్రత్యక్షతలు సువార్తల్లో కన్పిస్తాయి. [4]William Barclay, *The Acts of the Apostles*, The Daily Study Bible Series, rev. ed. (Philadelphia, Pa.: Westminister Press, 1976), 9. [5]వాగ్దానం చేయబడిన రాజ్యన్ని గూర్చిన యిట్టి భావనే, యేసును మెస్సీయాగా అంగీకరింపకుండ (ఎక్కువమంది యూదులను) చేసింది, ఈ భావనయే సరియైనదన్నట్టు సువార్త రచనల్లో ప్రభువు యొక్క శిష్యుల ప్రవర్తన సూచిస్తుంది. [6]''ఆయన ఒక సమయములో వారితో భోజనము చేయుచుండగా ...'' అని NIVలో ఉంది. ఈ మాటల్లో ఉన్న క్రియా వాచకంయొక్క భావంతో పండితులు ఏకీభవించడం లేదు. యేసు తన శిష్యులతో భోజనంచేసిన సంగతి మనకు తెలుసు (లూకా 24:41-43). అది ఆయనకు అవసరమయ్యింది కాదు; అయితే వారి క్షేమం కొరకు ఆయన అలా చేశారు. [7]''బాప్తిస్మమనే'' దాన్ని గ్లోసరీలో చూడు [8]''Work of the Holy Spirit in Acts (1)'' అనే Supplementary article వచ్చే సంచికలో చూడు. [9]''రాజ్య సంఘ స్థాపన'' - అనే వ్యాసాన్ని చూడు. [10]యోహాను పరిశుద్ధాత్మలోను, అగ్నితోను అని చెప్పగా, యేసు పరిశుద్ధాత్మలో అని చెప్పడంలో గుర్తించవలసిన విషయముంది. మారుమనస్సు పొందనివారు అనుభవించబోయే శిక్షను సూచిస్తుంది (లూకా 3:9, 17). ''అగ్నిలో బాప్తిస్మం'' పెంతెకొస్తు దినాన వచ్చిన - ''అగ్ని జ్వాలలవంటి నాలుకలకు'' సంబంధించింది కాక దుష్టులయొక్క నిత్యశిక్షకు సంబంధించినదైయుంది (ప్రకటన 20:14-15).

[11]అపొస్తలులకు రాజ్యంయొక్క స్వభావం అర్థమయ్యింది. అయితే అది ఎప్పుడు స్థాపించబడుతుందని మాత్రమే వారడిగినట్టు కొందరు నమ్ముతారు. అది అలా అయ్యే ఉండవచ్చు. అయితే - ''తిరిగి యిప్పించడం'' ''ఇశ్రాయేలు'' అనే పదాల ప్రయోగంవలన - రాజ్యాన్ని గూర్చిన క్రీస్తు బోధ యింకా వారికి తేటపడియుండలేదని నేననుకొంటున్నా. [12]F. F. Bruce, *The Book of Acts*, The New International Commentary on the New Testament, rev. ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 36. [13]కాలములు, సమయములు - అని తర్జుమా చేయబడిన మాటలకు గ్రీకు అర్థం ఒకటే. ఒకే భావాన్ని నొక్కిచెప్పడానికి కాబోలు, ప్రభువు అలా ప్రయోగించింది! దేవుడు తన రాజ్యాన్ని స్థాపించబోయే దెప్పుడో తెలిసికొనేది వారి పనికాదు. ''కాలములు సమయములు'' - అని **KJV** అన్నది; ''కాలాలు, తేదీలు'' అని - **NIV** అన్నది. [14]పెంతెకొస్తు దినాన ప్రభువుయొక్క ఉపదేశం వారి అవగాహనకు వచ్చింది. ఆ పెంతెకొస్తు దినం తరువాత (దేవుని) రాజ్యం భౌతికమయ్యిందనిగాని, రాజకీయమయ్యిందనిగాని భావించిన పొరపాటు అపొస్తలులు ఎన్నడూ చేయలేదు. [15]అపొస్తలులు కార్యగ్రంథంలో తరువాత జరిగిన సంభవాలు ద్వారా ఈ సంగతి బయటపడింది. వారిని యెరూషలేమునుండి బయటికి పంపడానికిని, అన్యజనులను వారంగీకరించడానికిని దేవుడు వారిని మెల్లగా నెట్టవలసి వచ్చింది. [16]పౌలు ప్రయాణాలే దూరదేశాలకు వెళ్లినట్టు అపొస్తలుల కార్యగ్రంథం ప్రధానంగా చెప్పుతుంది. గాని, ఈ వాగ్దానం అపొస్తలులందరికి చేయబడిందనే వాస్తవాన్ని విస్మరింపకూడదు. ఆది సంఘ పారంపర్యాలు ఆ పన్నిద్దరి సువార్త ప్రయాణాలను గూర్చి తెలుపుతున్నాయి. ప్రతి విషయంలో ఆ పారంపర్యాలు రైటుకాక పోవచ్చుగాని, అపొస్తలులు యేసుయొక్క వర్తమానంతో దూర ప్రాంతాలు వెళ్లిన మాటమాత్రం వాస్తవమే. [17]పనిచేసే స్థలాలుగా భూవలయంలో అనేక చోట్ల ఈ మాసపత్రిక అందింపబడుతుంది. పనిచేసే ఆ స్థలం దేవుడు కోరినదిగా మారినప్పుడు, పని ఆరంభించినప్పటినుండి, సువార్త కార్యక్రమాన్ని కొనసాగించే రూపంలోనే అది ఏర్పాటుచేయ వలసియుంటుంది. [18]అపొస్తలులు సాక్షులైయున్నారనే భావంతో- మనం సాక్షులమనడానికి వీలులేని కారణాన, ప్రబువును గూర్చి

ప్రకటించడం విషయంలో - "సాక్ష్యము" అనే మాట వాడడానికి వెనుకాడుతున్నాం. లూకా ఈ పదాన్ని ప్రత్యేకించి అపొస్తలులకే వినియోగించిన కారణాన, మన సువార్త ప్రకటనకు "సాక్ష్యము" అనడం యుక్తముగా ఉండదు. లూకా ఈ పదాన్ని వేరేరూపంగా అక్కడక్కడ వాడినందున మన వాడుకలో అలాటి పదప్రయోగాలకు అభ్యంతరం తెలుపవలసిన అవసరం ఉండదు. [19]అపొ. 6:13; 13:22; 14:3, 17; 16:2; 22:12; 26:5. [20]స్తెఫనుయొక్క మాదిరి అపొస్తలుల కార్యగ్రంథంలో 7వ అధ్యాయం చూడు.

[21]యేసు "**పైకెత్తబడ్డారు**" అన్నప్పుడు - పరలోకం "పై" నుందని (నరకం "క్రింద" ఉందనే) భావనను కొందరు కనుపరచజూస్తారు. అయితే: యేసు **భూలోకాన్ని వదలి వెళ్లారనే** భావాన్ని మానవ మనస్సుకు దేవుడు యింకా ఎలా బోధపరచగలరు? "పైకి" కాకుండ యేసు మరి యింకే దిశగుండా వెళ్లగలుగుతారు - అంటే, లోకంనుండి వెళ్లిపోడానికి? [22]ఎఫెసీ 4:10; 1 తిమోతి 3:16; 1 పేతురు 3:22. [23]లూకా దేవదూతలను సూచించినది యిది ఒక తీరు (లూకా 24:4). ఇద్దరు సాక్షులుగా నిలిచియుండబోవు ఇద్దరు దేవదూతలు వీరేనేమో (ద్వితీయో. 19:15). [24]వారు ఆకాశమువైపు చూచి, సమయం వ్యర్థం చేసికొనేదానికి బదులు, శిష్యులు యెరూషలేమునకు తిరిగివచ్చి, పనికి సిద్ధపడటం మంచిదని సువార్తికులు తరచుగా అంటూ ఉంటారు. వారు దాన్ని యిలా వర్తింపజేస్తారు. అంత ఎక్కువగా పరలోక ధ్యానంలో ఉండేవారు, భూలోకానికి పనికిరారు అట. [25]ఇది స్వల్ప సైన్యం, బలమైన శత్రువుతో పోరాడే దానికి పోల్చవచ్చు. అయితే గొప్ప సైన్యబలం వెనుక వస్తుందని ఎరిగి పోరాడడంలా ఉంటుంది. [26]"మారనాతాను" గ్లోసరీలో చూడు. [27]కొందరు ప్రభువు రాకడ కాలాన్ని ప్రకటించి, ఆ సమయానికి ఆయన తిరిగిరాకపోయేసరికి సిగ్గుపడ్డారు. ఏర్పరచబడిన కొందరికే ప్రభువు అదృశ్యంగా ప్రత్యక్షుడయ్యారనీ, తరువాత రావాలని ఆయన తిరిగి పరలోకానికి వెళ్ల నిర్ణయించుకొన్నారని వారు అన్నారు. అపొ. 1:11 మొదలైన లేఖనాలు వారి దోషాన్ని బయటకు ప్రదర్శిస్తున్నాయి (1థెస్స. 4:16). [28]Rick Atchley, "Evolution of Revolution," Southern Hills church of Christ, Abilene, Texas నందు September 9, 1984లో చేసిన ప్రసంగంలోనిది.

## ప్రసంగ సూచనలు

"Witnessing the Difference" అనే పేరుతో Rick Atchleyకి అపొ. 1 మీద ఒక ప్రసంగం ఉంది. మొదటి శతాబ్దపు క్రైస్తవులకును ఇరవైయవ శతాబ్దపు క్రైస్తవులకును సువార్తను ప్రకటించే ఆసక్తిలో వ్యత్యాసాన్ని ఆ ప్రసంగం చూపుతుంది. విశ్వాసంలో వ్యత్యాసం ప్రసంగానికి మూడు పాయింట్లున్నాయి:

1. యేసు మృతులలోనుండి లేపబడ్డారని వారు నమ్మారు; అది వారికి వర్తమానమిచ్చింది.
2. యేసు పరిపాలిస్తున్నారని వారు నమ్మారు; అది వారికి జీవిత గమ్యాన్ని సూచించింది.
3. ప్రభువు తిరిగి వస్తారని వారునమ్మారు; అది పనిచేయాలనే స్వభావాన్ని వారికి కలిగించింది.